క్లుప్తంగా

శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు డివిజన్ల కేటాయింపు

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు డివిజన్‌లను కేటాయిస్తూ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.సాంబయ్యకు శానిటరీ సూపర్‌వైజర్ బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఎస్‌కె.బాబుకు 1, 2, 3, 4, 5, 6, 50, 54, 55, 56, 57, 58, జె.బీమయ్యకు 8, 9, 10, 11, 12, 13, 14, 20, 21, 39, 40, 41, కె.మల్లయ్యకు 7, 15, 18, 19, 22, 23, 24, 25, 26, 27, 37, 38, ఎన్.ఎల్ల స్వామికు 16, 17, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 46, 47, జి.శ్రీనుకు 36, 42, 43, 44, 45, 48, 49, 51, 52, 53, 59, 60 డివిజన్లతో పాటు శానిటేషన్ స్టోర్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ పాఠశాల 1996- 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలకు కంప్యూటర్ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.సీతారామరెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, రామకృష్ణ, విజయకుమారి, రాధిక, లక్ష్మణరావు, ఆనందకుమారి, అలివేలు, నరేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు వంశీ, పుల్లారావు, ప్రవీణ్, రమేష్, లక్ష్మన్, రవీందర్, అప్పారావు, లలిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నరసింహారెడ్డి

కామేపల్లి: మండల పరిధిలోని పొన్నెకల్ గ్రామానికి చెందిన మాలపోలు ఏసు ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లభనేని అశోక్, శిలా సాగర్, నాగేశ్వరరావు, నాగండ్ల వెంకటేశ్వర్లు, వీరన్న, చంద్రశేఖర్, సునీల్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రి 33/11 కేవీ సబ్‌స్టేషన్ 11 కేవీ నెహ్రూనగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతులు కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏఈ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూనగర్, ఓల్డ్ డీఎంఅండ్‌హెచ్‌వో ఆఫీస్, శ్రీరక్షా హాస్పిటల్, వైరా రోడ్, నిజాంపేటల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మిస్టర్ బచ్చన్
వినోద	ఆయ్..
సాయిరాం	తంగలాన్
ఆదిత్య	కమిటీ కుర్రోళ్లు
శ్రీనివాస	డబుల్ ఇస్మార్ట్
సీఎస్ సినీ గెలాక్సి	డబుల్ ఇస్మార్ట్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	4
వంకాయ	36		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	34		20
కాకర	28	చుక్కకూర	3
బోడ కాకర	160		20
బీర	40	తోటకూర	3
దొండ	30		20
పొట్లకాయ	36	గోంగూర	5
చిక్కుడు	40		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		25
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	40		25
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

చిన్నపిల్లల కోసం కార్టూన్ బొమ్మల రాఖీలు



వెండి రాఖీలు





గిరాఖీ మొదలైంది..

రక్షాబంధన్ కట్టేందుకు అక్కాచెల్లెళ్ల హడావుడి

- రాఖీలు, స్వీట్ల కొనుగోళ్లలో నిమగ్నం
- ధరలు పెరిగినా తగ్గని కొనుగోళ్లు



నగరంలోని కమాన్ బజార్‌లో రాఖీల విక్రయం (ఇన్‌సెట్) వివిధ రూపాల్లోని రాఖీలు

సండే స్పెషల్

ఖమ్మంగాంధీచౌక్: రాఖీ సంబురం ప్రారంభమైంది. రాఖీ వేడుకలను సోమవారం జరుపుకునేందుకు అక్కచెల్లెళ్ల హడావుడి ప్రారంభమైంది. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచికగా రాఖీ పండుగను జరుపుకుంటారు. రాఖీ అంటే రక్షణ బంధం. నగరంలో ఎక్కడ చూసినా రాఖీలు, స్వీట్ల విక్రయాలు జరుగుతున్నాయి.

జోరుగా రాఖీల విక్రయాలు

రకాలను బట్టి ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు. రూ.5 మొదలు రూ.100 పైన ధరలతో కూడా రాఖీల ధరలు ఉన్నాయి. అంతేగాక కొందరు ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న వారు వెండి, బంగారంతో కూడిన రాఖీలను కూడా ప్రత్యేకంగా తమ సోదరులకు కడుతుంటారు. నగరంలోని కమాన్ బజార్, కస్బాబజార్, వైరా రోడ్డు, బైపాస్, ఇల్లెందు, ముస్తాఫానగర్, ప్రకాష్‌నగర్, బస్ డిపో రోడ్లలో రహదారుల వెంట, దుకాణాల వద్ద ప్రత్యేకంగా రాఖీ స్టాళ్లను ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. తయారు చేయించి బట్టి ధరలను నిర్ణయించి విక్రయిస్తున్నారు.

సోదరుల వద్దకు..

దూర ప్రాంతాల్లో ఉన్న అక్కచెల్లెళ్లు, తమ అన్నతమ్ములకు రాఖీలు కట్టేందుకు వెళ్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు బస్సుల్లో, రైళ్లలో బయలుదేరి వెళ్తున్నారు. ఇక రాఖీలు కడితే ఆ సోదరులు తమ అక్కచెల్లెల్లు ఆనందంగా ఉండాలని కోరుకుంటూ వారికి కట్నకానుకలు సమర్పిస్తారు. కొందరు ఇష్టమైన వస్తువులను కొనిస్తారు. కొందరు బట్టలు పెట్టి తమ స్థోమతకు తగిన విధంగా తమ అక్కచెల్లెళ్లను ఆనందపరుస్తారు. రక్షాబంధన్ రోజున తమ ప్రేమానురాగాలను పంచుకుంటారు.

స్వీట్లకూ గిరాకే..



రాఖీ కట్టే అక్కచెల్లెల్లు తమ వెంట స్వీట్లను తీసుకువెళ్తారు. రాఖీలను కట్టి వారు ఉన్నతంగా ఉండాలని కోరుకుంటూ స్వీట్లను తినిపిస్తారు. దీంతో రాఖీలతో పాటు స్వీట్లకు కూడా గిరాకీ పెరిగింది. కొందరు రాఖీలతో పాటు స్వీట్లను విక్రయిస్తున్నారు. కొందరు రాఖీలను కొనుగోలు చేసి స్వీట్ల దుకాణాలకు వెళ్లి తమకు ఇష్టమైన స్వీట్లను కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదునుగా స్వీట్ల దుకాణాల యజమానులు రకాన్ని బట్టి డిమాండ్ ఉన్న రకాలకు ధరలను పెంచి విక్రయిస్తున్నారు.

21న ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్‌ను ఈనెల21న ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం క్యాంప్ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్ సహకారంతో ఈ ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని సత్యనారాయణపురంలోని రాంలీల ఫంక్షన్‌హాల్‌లో మంత్రి పొంగులేటి చేతుల మీదుగా క్యాంపు ప్రారంభమవుతుందని, ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు 8985096699 నెంబర్‌కు తమ వివరాలు తెలపాలన్నారు.

జనగణన చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధం



మాట్లాడుతున్న దాస్‌రాంనాయక్

ఖమ్మం మామిళ్లగూడెం: ఓబీసీల కులాధారిత జనగణన చేయకపోవటం రాజ్యాంగం కల్పించిన హక్కులకు విరుద్ధమని బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాస్‌రాంనాయక్ అన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన 2వ మహాసభలో ఆయన మాట్లాడుతూ... ఇది పాలక వర్గాలు చేస్తున్న కుట్ర అన్నారు. ప్రభుత్వ సంస్థలని ప్రైవేటీకరించడం అంటే దేశంలోని ప్రజల సంపదని దోచుకొని వారిని పేదరికంలోకి నెట్టివేయడమన్నారు. జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు ధర్మయ్య, ఓయూ ప్రొఫెసర్ యాలాద్రి, అజయ్‌బాబు, ఎండి.రసూల్, రాంబాబు, విజయ్‌కుమార్, వెంకటరమణ, అబ్దుల్ రెహమాన్, రమాదేవి, కనకరాజు, వీరబాబు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత



ఫోన్ అందజేస్తున్న పోలీసులు

కూసుమంచి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై-2 శ్రీకాంత్ బాధితుడికి అందజేశారు. మండలంలోని ఈశ్వరమాధారం గ్రామానికి చెందిన షేక్ నజీర్ తన ఫోన్‌ను ఈనెల 10న పోగొట్టుకోగా ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్‌తో పోలీసులు ఫోన్‌ను కనిపెట్టి స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఫోన్‌ను నజీర్‌కు అందజేశారు. టెక్ టీం ఆపరేటర్ తేజావత్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

నేలకొండపల్లి: దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ చైర్మన్ పీవీ.చలమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వారి ప్రధాన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు దీక్ష చేస్తామని ప్రకటించారు.

‘దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదం’



మాట్లాడుతున్న యర్రా శ్రీకాంత్

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ మతాల మధ్య చిచ్చు పెడుతుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఆరోపించారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలో మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం నాగేశ్వరరావు, కృష్ణయ్య, వాసిరెడ్డి వీరభద్రం, గణపతి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలి



సమావేశంలో అధికారులు

రఘునాథపాలెం: గ్రామాల్లో ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో డ్రైడే కార్యక్రమాలపై పర్యవేక్షణ పెంచడంతోపాటు, పారిశుద్ధ్య పరిరక్షణపై దృష్టి సారించాలని ఎంపీడీఓ అశోక్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్య పరిరక్షణపై మండల స్థాయి కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఇంటిని తనిఖీ చేసే విధంగా అధికారులతో 130 కమిటీలను ఏర్పాటు చేశామని, ఆ కమిటీ కేటాయించిన ప్రాంతాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధుల ప్రభలకుండా తగు చర్యలు కోసం దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యశాఖ అధికారి శ్రీకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐకేపీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో రక్షాబంధన్



రాఖీలు కడుతున్న విద్యార్థినులు

ఖమ్మంసహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా శనివారం నిర్వహించిన వేడుకల్లో విద్యార్థినుల విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు. డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

ట్రైనిటాట్స్‌లో..



స్థానిక బస్ డిపో రోడ్డులోని ట్రైనిటాట్స్ స్కూల్‌లో రాఖీ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ శెట్టి భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: సీనియర్ సిటిజన్ల సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయటానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సంఘ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అన్నారు. ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, కార్యదర్శి గుడిమళ్ల సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్ధన్, సీనియర్ సిటీజన్ ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్ధన్‌రావు, కోశాధికారి కొత్తా సత్యనారాయణరెడ్డి, సభ్యులు వేగినేటి లక్ష్మయ్య, రాఘవయ్య,శ్రీనివాసరావు, టి.జనార్ధన్, నాగేశ్వరరావు, శ్రీహరి, ఆంజనేయులు, లక్ష్మయ్య, నర్సయ్య, రాధాకృష్ణ, మోహన్‌రావు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఖమ్మంరూరల్: కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకుడు గుర్రం అచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో ఈ నెల 22న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. బందెల వెంకయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్, మల్లయ్య, కుర్రా వెంకన్న, మాధవరావు, లలిత, రామదాసు ఉన్నారు.

రఘునాథపాలెం: ఆరుగ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ నిర్వహించనున్న చలో హైదరాబాద్ పోస్టర్లను మండలంలోని వేపకుంట్లలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు విడుదల చేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి, ఆవుల మంగతాయి, లక్ష్మణ్, పాపారావు, నరసయ్య, నాగేశ్వరరావు, మదార్‌సాహెబ్ ఉన్నారు.

సదస్సును జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: గౌడ జనహక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ ఆధ్వర్యంలో ఈ నెల 18న ఖమ్మంలో ఎంఎస్ కనవర్షన్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా కులగణన, బీసీల రిజర్వేషన్‌పై జరిగే సదస్సును జయప్రదం చేయాలని పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌడ జనహక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ... కులగణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. నాయకులు రాంబాబు, శ్రీనివాస్‌గౌడ్, విజయకుమార్, సోమరాజు, ఉమాయాదవ్, నాగమణి, జయ, కృష్ణవేణి, విజయ్‌కుమార్, సోమరాజు, లింగబోయిన లక్ష్మణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

‘లయన్స్’ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్ క్లబ్‌ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పై కాలినడక వ్యాయామం చేసే వారికి శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరాం, కోశాధికారి గోవిందరావు, పూర్ణచందర్ రావు, విశ్వేశ్వరరావు, గోవర్ధన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ శ్యాంసన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరిస్తూ పాఠశాలల అభివృద్ధికి తమవంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం వారికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం ఎస్.ఆనందరావు సూచించారు. మండలంలోని మంగాపురం తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, కమిటీ ప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన నిరసనలు..

కోల్‌కతాలో మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి, అతిదారుణంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్ని వర్గాల ప్రజలు ముక్తంకంఠంతో డిమాండ్‌చేశారు. ఈ మేరకు ఆ దుర్ఘటనపై శనివారం నిరసనలు వెల్లువెత్తాయి. వైద్య సిబ్బంది విధులు బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఆమెకు నివాళులర్పించారు. పలుచోట్ల నిందితుల దిష్టిబొమ్మ దహనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం మయూరి సెంటర్: పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం..



తిరుమలాయపాలెం: విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది



నేలకొండపల్లి: వైద్యులు, సిబ్బంది నిరసన



ఖమ్మం మామిళ్లగూడెం: కొవ్వొత్తులతో నిరసన



కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద..



ఖమ్మంసహకారనగర్: ర్యాలీ నిర్వహిస్తున్న స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థులు



రఘునాథపాలెం: మంచుకొండలో..



ఖమ్మంరూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

ప్రభుత్వ భూములను కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో సర్వే నంబర్ 254లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని ఆ భూములను కాపాడాలని కోరుతూ శనివారం అఖిలపక్షం నాయకులు తహసీల్దార్ పివి.రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రానికి మంజూరైన ఐటీఐ కాలేజీని ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని, ఈ విషయంపై అన్యక్రాంతమైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి చట్టరీత్య చర్య తీసుకుంటానని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. నాయకులు కొమ్ము శ్రీను, చీమ రామకృష్ణ, మట్టే నాగేశ్వరరావు, కొమ్ము పూలే, గంట కృష్ణ, వెంకటేశ్వర్లు, అశోక్, పగిడిపల్లి బాబు, మహేష్‌బాబు, నాగేశ్వరరావు, వెంకటేష్, స్వామి పాల్గొన్నారు.